కర్నూలు । నంద్యాల
వార్త
20 నవంబరు , 2023 సోమవారం పేజీలు 4

## ఇంజ్యోతి రేణుక ఎల్లమ్మ విగ్రహాపునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ టీజీ

**కర్నూలు విద్య, నవంబరు 19, ప్రభాతవార్త:** కర్నూలు మండల పరిధిలోని గొంది పర్ల గ్రామంలో ఇంజ్యోతి రేణుక ఎల్లమ్మ ఆల యంలో విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజి వెంకటేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనకు రేణుక ఎల్లమ్మ ఆలయ ధర్మకర్త మండలితో పాటు గ్రామ పెద్దలు ప్రజలు ఘనంగ స్వాగతం పలికారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజి వెంకటేష్ రేణుక ఎల్లమ్మ ఆలయ పున:ప్రారంభ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈసందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ అధ్వర్యంలో శాలువకప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రేణుక ఎల్లమ్మ అమ్మవారికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజి వెంకటేష్ పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షురాలు ప్రమీలమ్మ, శివన్నలతో పాటు గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా టీజి వెంకటేష్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలు శాంతి సౌభాగ్యా లతో జీవించా లని అకాంక్షించారు. ప్రతిఒక్కరు అధ్యాత్మిక విలువలు పెంపొందించుకొని సమాజహితానికి పాటుపడాలని ఆయన సూచించారు.



## పనిచేసే వారికే పట్టం కట్టండి

**- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**

**చాగలమర్రి, నవంబర్19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలు, రైతులు, మహిళలు, యువత కోసం నిత్యం కృషి చేసేవారికే పట్టం కట్టాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పిలువునిచ్చారు. ఆదివారం మండలంలోని బికొత్తపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆమెకు స్థానిక టీడీపీ నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బుక్‌లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బ్రిటిష్ పాలన నడుస్తుందన్నారు. ఎన్నడు లేని విధంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తాగునీటి వనరులు రైతులకు సమకూర్చలేని దుస్థితి ఈ ప్రభుత్వం చేరకుందన్నారు. నియోజవర్గంలో ఎంపి, ఎమ్మెల్యే, జలవనరుల సలహాదారుడు ఉండి కూడా తెలుగుగంగ, కేసీ కెనాల్‌కు సాగునీటిని తెప్పించలేని దౌర్భగ్య స్థితిలో ఉన్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా కూడా రైతులతో కలిసి కలెక్టర్‌ను కలిసి కేసీకి నీరు తెప్పించిన ఘనత తెలుగుదేశం పార్టీది అన్నారు. ఒక్కసారి అవకాశం అని చెప్పి అధికారంలోకి వచ్చి సమస్యల పై ప్రశ్నించినవారి పై కేసులు పెట్టి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ వైసీపీ నాయకులు ముందుకు వెలుతున్నారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, 18ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు, జిల్లా వ్యాప్తంగా మహిళలకు ఉచిత బసు స్రప్రయాణం, రైతులకు వ్యవసాయం కింద రూ.20వేలు సహాయం, నిరుద్యోగ యువత నెలకు రూ.3వేలు సహాయం ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా, మండల కనీ వ్నర్ లాయర్ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు సల్లా నాగరాజు, పెద్ద ఈశ్వర్‌రెడ్డి, గోపాల్, గంగన్న, సురేష్ కుమార్‌రెడ్డి, పుల్లారెడ్డి, సంజీవరెడ్డి, మోహన్, పెద్ద సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డోన్‌ను వీడని నీడలా.. కోట్ల,కెఇ కుటుంబాలు..!

- మళ్లీ తెరపైకి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వారిలోనే అంటూ వదంతులు
- బలం చేకూర్చుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన మాటలు
- కోల్పోయిన పుర్వవైభవానికి పునరుత్తేజం నింపేందుకే ఆ రెండు కుటుంబాల యత్నమా..!?
- బీసీ కార్డుతో కెఇ కుటుంబానికా.. సీనియార్టీతో కోట్ల కుటుంబానికా?
- డోన్ నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల అయోమయం



**రాష్ట్రంతోపాటు దేశంలో ప్రత్యేకతను డోన్ అసెంబ్లీ నియోజకవర్గం కోట్ల, కెఇ కుటుంబాలకు కంచుకోటగా దాదాపు అర్థశతాబ్ధంతో పాటు కొనసాగుతూ వచ్చింది. అయితే ఇటీవల నియోజకవర్గాల పునర్విభజన, రాష్ట్ర విభజనతో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో కనీస ఉనికి సైతం కోల్పోవడంతో కెఇ, కోట్ల కుటుంబాలు రెండు టీడీపీ నుండే బరిలో దిగేందుకు సిద్ధమయ్యాయి.**

• వివరాలు 3లో

**బేతంచెర్ల, నవంబర్19, ప్రభాతవార్త:** కోట్ల కుటుంబం ఆలూరు నుండి కెఇ కుటుంబం డోన్ నియోజక వర్గం నుండే 2014, 2019 ఎన్నికల్లో పోటీ చేయడం జరిగింది. అనుహ్యాంగా ప్రస్తుత ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాద రెడ్డి వైఎస్సార్‌సీపీ నుండి ఎమ్మెల్యేగా పోటీచేసి రెండుసార్లు కెఇ ప్రతాప్ పై విజయం సాధించడంతో కోట్ల, కెఇ కుటుం బాలు డోన్ నియోజకవర్గంలో పూర్తిగా పూర్వ వైభవాన్ని కోల్పోయాయని చర్చ నడుస్తున్న తరుణంలో ఇటీవల టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు డోన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్మవరం సుబ్బారెడ్డిని ప్రకటిం చడం ఆ వాదనకు మరింత బలం చేకూర్చింది. అయితే నంద్యాలలో నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ సమయంలో జిల్లా టీడీపీ శ్రేణులు నిరసన తెలపడంలో పూర్తిగా విఫలమయ్యాయని అధిష్ఠానం భావించింది. దీనికి తోడు అంతకుముందే కడప ఎంపి అవినాశ్ రెడ్డి అరెస్ట్‌ను కర్నూలులో రెండు రోజులపాటు అడ్డుకుని వైసీపీ శ్రేణులు పట్టు చూపిన దానిని చూస్తే నంద్యాల జిల్లాలోని టీడీపీ శ్రేణులు ఇలాంటి ఆందోళన కార్యక్రమాలో అంత చురుగ్గా పాల్గొనలేవన్న ఉద్దేశ్యంతో టీడీపీ అధిష్ఠానం డోన్ నియోజకవర్గం లోని పట్టున్న కెఇ, కోట్ల కుటుంబాల్లో ఎవరికో ఒకరికి ఎమ్మెల్యే అభ్యర్థి ఇవ్వాలని పునరాలోచనలో పడినట్లు వదంతులు వినిపిస్తున్నాయి. అయితే మాజీ మంత్రి కెఇ ప్రభాకర్ ఈనెల 23వ తేదిన తన బర్త్‌డేను డోన్‌లోనే జరుపుకుంటున్నట్లు ఆ వర్గీయులు..

## రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, నవంబర్19, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని అవుకుమెట్ట వద్ద గల శ్రీ సద్గురు షిరిడి సాయిబాబా ఆలయం రజతోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువకప్పి పూజలమాలతో వారిని ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ సుబ్రహ్మణ్యం, గాధంశెట్టి వేణు గోపాల్, గుండా బాలాజీ, గుండా రవికుమార్, జక్కా సుబ్రహ్మణ్యం, తిరుపాల్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి జెండాను తొలగించిన వైసిపి నాయకులు

- అడ్డుకోబోయిన టిడిపి నాయకులు
- టిడిపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు
- టిడిపి నాయకులను విడుదల చేయాలంటూ రోడ్డుపై నిరసన
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి బలవంతపు అరెస్టు
- డిఎస్‌పితో చర్చించిన టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి

**మంత్రాలయం, నవంబర్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని సర్కిల్‌లో ఉన్న టిడిపి జెండాను అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు తొలగించగంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో వైసిపి జెండాను నూతనంగా ఆవిష్కరించాలని నాయకులు అనుకున్నారు. అయితే టిడిపి జెండాను తొలగించి వైసిపి జెండాను పాతాలని ప్రయత్నించారు. ఇందులో భాగంగా టిడిపి జెండాను పూర్తిగా తొలగించి వైసిపి జెండా పాతడానికి ప్రయత్నాలు జరుగుతుండగా సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు టిడిపి జెండాను తొలగించవద్దంటూ అడ్డుకోబోయారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతాయన్న సమాచారంతో మాధవరం ఎస్‌ఐ కిరణ్ తన సిబ్బందితోఅక్కడికి చేరుకొని టిడిపి నాయకులను అరెస్టు చేసి మంత్రాలయం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాచారం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మా టిడిపి జెండాను తొలగించడమే కాక అక్రమంగా మా నాయకులనే అక్రమంగా అరెస్టు చేశారని మా టిడిపి నాయకులను విడుదల చేయాలని, తొలగించిన టిడిపి జెండా స్థలాన్ని పరిశీలించడానికి మాకు అనుమతి ఇవ్వాలని జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. సిఐ శ్రీనివాసులుమాత్రం ససేమిరా అనుమతి ఇచ్చేది లేదంటూ అడ్డుకున్నారు. అయినా సరే బలవంతంగా మేము వెళతా మంటూ శ్రీనివాస్‌రెడ్డితో టిడిపి నాయకులు మందుకు వెళ్ళగా పోలీసులు శ్రీనివాస్‌రెడ్డిని బలవ ంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి మంత్రాలయం స్టేషన్‌కు తరలించారు. సుమారు గంటసేపు జాతీయ రహదారిపై టిడిపి నాయకులు ఆందోళన చేయడంతో ఏమి జరుగుతుందో అని ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం తెలుసుకున్న టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి మంత్రాలయం స్టేషన్‌కు చేరుకొని డిఎస్‌పి సీతారామయ్యతో చర్చించారు. తప్పుచేసిన వైసిపి నాయకులను అడ్డుకోకుండా తప్పుచేయని మా నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని తిక్కారెడ్డి డిఎస్‌పిని ప్రశ్నించారు. వీరివెంట టిడిపినాయకులు ఎల్లారెడ్డి, చావడి వెంకటేష్, భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్‌తో పాటు వందమంది టిడిపి కార్యకర్తలు ఆందోళనలో పాల్గొన్నారు.





## టిడిపి నుండి భారీగా ఎమ్మెల్యే సమక్షంలో వైకాపాలో చేరిక..



**వెలుగోడు, నవంబర్ 19, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలోని జండాపేటలో టిడిపి నాయకులు యూసుఫ్‌తోపాటు 40 కుటుంబాలు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతు జగనన్న సంక్షేమ పథకాలు, గత కొన్ని సంవత్సరాలుగా టిడిపిలో ఉన్నామని జగనన్న పాలనలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులం అయి టిడిపిని వీడి వైసిపిలో చేరుతున్నామన్నారు. అందరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో అందరికి సముచిత స్థానం ఉంటుందని, రానున్న 2024 ఎన్నికల్లో వైకాపా విజయానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 630 మొబైల్ ఫోన్లు రికవరీ..!

**: జిల్లా పోలీసు కార్యాలయంలో మొబైల్ రికవరీ మేళా**



**కర్నూలు, నవంబర్ 19, ప్రభాతవార్త :** పోగోట్టుకున్న మొబైల్ ఫోన్లను ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరి చేసి భాధితులకు అందజే శారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో ఏర్పాటు చేసిన "మొబైల్ రికవరీ మేళా" లో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ రూ.1 కోటి 26 లక్షల విలువ గల 630 మొబైల్ ఫోన్ లను బాధితులకు అందజేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉంది. మొబైల్ కొనుగోలు చేసినప్పటి నుండి ప్రతి ఒక్కటి మొబైల్ నిక్షిప్తమై ఉంటుంది. కష్టపడి కోనుగోలు చేసిన తర్వాత మొబైల్ పోగోట్టుకుంటే కలిగే భాధ, ఆవేదన మనందరికి తెలుసన్నారు. పర్స నల్ వివరాలు, ఫోటోలు, ఫోన్ నెంబర్లు, వ్యాపార లావా దేవిలు, అటాచ్ మెంట్స్, సెంటిమెంట్స్, ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహారాలు, ఇలా చాలా మిస్ అవుతారన్నారు. ఫోన్ పోగోట్టుకున్న వ్యక్తి కి ఫోన్ దొరకదని అనుకున్నప్పుడు మానసిక వేదనను వివరించడం చాలా కష్టం, ఈ ఆవేదనను దృష్టిలో ఉంచుకుని మొబైల్ ఫోన్లను కర్నూలు పోలీసులు కష్టపడి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరుగుచున్నది. సెల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితం లో అంతర్భాగం అయ్యిందని బయటకు వెళ్లినపుడు మొబైల్ ఫోన్‌ను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. రెండవ విడతలో 630 మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పోలీసును మరియు ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నాం. మొబైల్ పోయిన తర్వాత బాధపడడం కంటే ఆ మొబైల్ ఫోన్ పోగోట్టుకోకుండా జాగ్రత్తలు పాటించడం మంచిదని జిల్లా ఎస్పీ కృష్ణకాంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోగోట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పట్టణ డిఎస్పీ విజయ శేఖర్, ట్రైనీ డిఎస్పీ భావన, సిఐలు ...శ్రీనివాస రెడ్డి, అబ్దుల్ గౌస్, శ్రీరామ్, పవన్ కుమార్ , సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం ఎస్సై వేణుగోపాల్, ఎస్సైలు .. మోహన్ కిశోర్, ఖాజవలి , సైబర్ ల్యాబ్ టెక్నికల్ పోలీసులు ఉన్నారు.

# బాల్‌బాల్‌కు బెట్టింగ్‌లు..!

- ఉత్కంఠ బరిలో క్రికెట్ చుస్తున్న ప్రజలు
- నంద్యాల పోటాపోటిగా వైసీపీ, టిడిపి భారీ స్క్రీన్‌ల ఏర్పాటు

**నంద్యాల విద్య, నవంబరు 19, ప్రభాతవార్త:** ప్రపంచ ఫైనల్ పోటీల్లో భారత్, ఆస్ట్రేలియాలు ఆదివారం తలపడుతున్నాయి. నంద్యాల్లో పోలీసుల కన్నుగప్పి బెట్టింగ్ రాయుళ్లు బాల్ బాల్‌కు బెట్టింగ్‌లు కడుతూ ఉండడం విశేషం. పబ్లిక్‌గా, ప్రైవేట్‌గా హోటల్స్‌లో రూంలు తీసుకొని బెట్టింగ్‌లు నిర్వహిసు ్తన్నట్లు నష్టపోయిన బెట్టింగ్‌దారు బాధితులు వాపోతున్నారు. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఇండియా 270 పైగా పరుగులు చేస్తుందని బెట్టింగ్‌లో పాల్గొన్న బాధితులు 240 పరుగులతోనే ఇండియా అలౌట్ అవడంతో నష్టపోయానని పేర్కొంటున్నారు. ఉత్కంఠభరితగా జరుగుతున్న మ్యాచ్‌లో గెలుపేవరిదో తెలడానికి రాత్రి 10 గంటల అవుతుంది. జిల్లా కేంద్రమైన నంద్యాలలో వైసీపీ పార్టీ తరుపున ఎస్పీజీ మైదానంలో భారీ స్క్రీన్‌ను ఏర్పాటు చేసి భారీ మైకులు ఏర్పాటు ఉచితంగా క్రికెట్ చూసేందుకు ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు కలీల్ టాకీస్ ప్రాంగణంలో స్క్రీన్ ఏర్పాటు టిడిపి అభిమానులకు ఉచితంగా క్రికెట్ మ్యాచ్‌ను చూసే సదుపాయాన్ని కల్పించారు. ఆ ప్రాంతాల్లో క్రికెట్ చూసే నిర్వాహకులు కూడ చిన్న చిన్న బెట్టింగ్‌లు కాసుకుంటూ కాలక్షేపం చేయడం విశేషం.

## వైభవంగా ధ్వజస్థంభ ప్రతిష్ట వేడుకలు



**పెద్దకడబూరు, నవంబర్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నందు నూతన ధ్వజస్థంభ ప్రతిష్ట వేడుకలు ఆదివారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక అర్చకుల బృందాన్ని తీసుకువచ్చి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాదిమంది భక్తులమధ్య నూతన ధ్వజస్థంభాన్ని ప్రతిష్టించారు. మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తనయుడు ప్రదీప్‌రెడ్డి శ్రీ ఆంజనేయస్వామి ధ్వజస్థంభ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ, ఎంపిటిసి సభ్యులు మహదేవమ్మ, వైసిపి నాయకులు మహదేవ, డీలర్ మహదేవ టిడిపి నాయకులు నరిస్రరెడ్డి గ్రామ పెద్దలు రామదాసు, అయ్యప్ప, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'బీసీ పేదల పక్షమా .. కార్పోరేట్ సంస్థల పక్షమా ..?'

- పేదల భూపంపిణీకి, ఇళ్ల స్థలాలకు అడ్డు తగలడం సిగ్గుచేటు
- మాజీ ఎమ్మెల్యే బీసీపై మండిపడిన ఎమ్మెల్యే కాటసాని
- అంకిరెడ్డిపల్లెలో పిహెచ్‌సీ కేంద్రానికి భూమిపూజ ..

3లో



**కొలిమిగుండ్ల, నవంబరు 19, ప్రభాతవార్త :** పేద ప్రజల భూపంపిణీకి, ఇళ్ల స్థలాల పంపిణీకి అడ్డుపడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి పేద ప్రజల పక్షమా ..?, కార్పోరేట్ వ్యవస్థల పక్షమా ..? అంటూ బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఆదివారం కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో రూ.2.55కోట్ల నిధులతో, 1.60ఎకరాల్లో నిర్మాణం చేయనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ప్రభుత్వ ఆసుపత్రి)కి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి తీరుపై మండి పడ్డారు. పేద ప్రజలకు అసైన్డ్ భూమి పంపిణీ చేసి వారిని ఆదుకోవాలని వైసీపీ ప్రభుత్వం సంకల్పిస్తే దాన్ని అడ్డుకోవడానికి కోర్టుకు వెళ్లారని విమర్శించారు. ఇదంతా మైనింగ్ భూమి, ఇది పరిశ్రమలకు పనికి వస్తుందని, పేద ప్రజలకు పంపిణీ చేయకూడదని, పరిశ్రమలకే ఇవ్వాలని చెప్పడం చూస్తే బీసీ జనార్ధనరెడ్డి అసలు ప్రజల మనిషా ..? కార్పోరేట్ సంస్థల మనిషా అన్న అనుమానం ప్రతి ఒక్కరికీ కలుగుతుందన్నారు. కార్పోరేట్ సంస్థలకు అవసరమైతే తిరిగి, ప్రజలనుండి వారికి పరిహారం చెల్లించి, సేకరిస్తారని అన్నారు. పేద ప్రజలు బాగుపడటం బీసీ జనార ్దనరెడ్డికి ఇష్టం లేదని ఎమ్మెల్యే కాటసాని ఆరోపించారు. బనగానపల్లెలో ఇళ్ల స్థలాల పంపిణీని అడ్డుకున్నారని అన్నారు. నాపరాతి పరిశ్రమల యజమానులకు నిభంధనలు పక్కకు పెట్టి రాయల్టీలు మంజూరు చేయాలని తాను అధికారులకు చెబితే, బీసీ జనార్ధనరెడ్డి నంద్యాలకు వెళ్లి నిభంధనలకు విరుద్ధంగా రాయల్టీలు ఏలా ఇస్తారంటూ అధికారులను బెదిరించారని ఎమ్మెల్యే కాటసాని ఆరోపించారు. అసలు బీసీ ఎవరి కోసం పనిచేస్తున్నారంటూ ప్రశ్నించారు. ప్రజల భవిష్యత్తు కాదు ముందు మీపార్టీకి భవిష్యత్తు, గ్యారంటీ లేదు అది తెలుకోండి అంటూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బీసీపై మండి పడ్డారు. నాపరాళ్ల పరిశ్రమకు ప్రభుత్వం, తాను అండగా వుంటామని, ఇప్పటికి సంభంధిత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో గనుల యజమానులతో మాట్లాడించడం జరిగిందన్నారు. ముడి సరుకు రూపంలో వున్న నాపరాయికి ఎటువంటి పన్నులు లేకుండా, పాలిషింగ్ యూనిట్‌కు చేర్చుకొని, పాలిష్ వేసిన తరువాతే పన్నులు వర్తించేలా చేస్తామని మంత్రి చెప్పారన్నారు. నాపరాతి పరిశ్రమకు అన్నివిధాలా అండగా వుంటామని మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కాటసాని పెర్కొన్నారు.

**వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న జగనన్న :** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి జగనన్న వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. అంకిరెడ్డిపల్లెకు ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు కావడం పేద ప్రజలకు, గని కార్మికులకు ఎంతో ప్రయోజనకరమని వారన్నారు. 4నెలల్లో భవన నిర్మాణాన్ని పూర్తిచేసి, అందుబాటులోకి తీసువస్తామని ఎమ్మెల్యే కాటసాని పెర్కొన్నారు. ఇప్పటికే ఇద్దరు వైద్యులు, సిబ్బందిని ప్రభుత్వం అంకిరెడ్డిపల్లె ఆసుపత్రికి కేటాయించిందని అన్నారు. అంకిరెడ్డిపల్లె గ్రామానికి అల్ట్రాటెక్ పరిశ్రమ సహకారం మరువలేనిదన్నారు. అంకిరెడ్డి పల్లెను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని, రూ.1కోటితో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తామన్నారు. రూ.70లక్షలతో పైప్‌లైన్‌కు మరమ్మత్తులు, జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## చిన్నారుల భవిషత్తు బాబుతోనే ..!

**: మాజీ యంయల్ఎ బిసి**

**కోవెలకుంట్ల, నవంబరు 19, ప్రభాతవార్త :** రాబోవు కాలంలో చిన్నారుల భవిషత్తు అంతా బాబుతో ముడిపడి ఉందని మాజీ యంయల్ఎ బిసి. జనార్ధనరెడ్డి అన్నారు. బాబు ఘూరుటి భవిషత్తు గ్యారెంటి ప్రోగ్రాం మండల కేంద్రమై సంజామలలో అదివారము ఉదయం నిర్వహించారు ఈసందర్భముగా గ్రామంలో బిసికి ఘనస్వాగతము లబించింది, అడుగడుగున పూల వర్షము కురిపించారు. అనంతరము అయన ఇంటింటికి వెల్లి బాబు వస్తే కలిగే ప్రయోజనాలు వివరించారు ఈసందర్బముగా ఒక చిన్నారిని ఎత్తుకుని ముద్దాడి బాబు నీ భవిషత్తు బాబుతో ముడి పడిందని చెప్పారు. నేటి చిన్నపిల్లలకు బాబు ఘూర్టితో బంగారు భవిషత్తు ఉంటుందని చెప్పారు. అయన వస్తేనే రైతులు,. శ్రామికులు, కర్షకులు, రైతులు అందరు సుఖంగా ఉంటారని చెప్పారు. అయన వస్తే మన రాష్ట్రం అన్ని విదాల ముందుకు సాగుతుందని చెప్పారు. జగన్ లాంటి సైకోలకు మీరు మళ్లి ఛాన్సు ఇస్తే మీ గోతిలో మీరే పడినట్లు అవుతుందని చెప్పారు. ఇప్పుడు దౌర్జన్యాలు చేస్తున్నారు రేపు మీరందరు అశీర్వదించి మళ్లి అసెంబ్లీకి పంపితే ఊరికి ఒకరిని రౌడిలను నియమిస్తాడని చెప్పారు. కావున మీ భవిషత్తు బాబుగుండాలంటే బాబుకు స్వాగతము పలుకాలని కోరారు.



# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వైకాపా ప్రభుత్వం - మాజీ ఎమ్మెల్యే బీసీ

- నాలుగున్నరేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు
- దుల్హన్ పథకాన్ని గాలికివదిలేసిన సీఎం వైఎస్ జగన్
- మైనార్టీలకు తీరని అన్యాయం చేసిన వైకాపా ప్రభుత్వం
- ఉసేనాపురంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**బనగానపల్లెరూరల్, నవంబర్19, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు అమలుకాని హామీలు ఇచ్చి వారిని తీ వ్ర మోసం చేశారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని ఉసేనాపురం గ్రామ పంచాయతీ పరిధిలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ గ్రామానికి చేరుకోగానే స్థానిక తేదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా కూడా రాష్ట్రంలో ఎక్కడా కూడా ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. అదే విధంగా నిరుపేదలైన మైనార్టీ సోదరుల సంక్షేమం కోసం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన దుల్హన్ పథకాన్ని కూడా ఈ సైకో ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. దీంతో మైనార్టీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే గతంలో తేదేపా అధికారంలో ఉన్నప్పుడు అర్హులైన ప్రతి పేదవారికి ఎలాంటి నిబంధనలు, ఆంక్షలు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని కాని ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నిబంధనల పేరుతో పలు సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తున్నరన్నారు. అదే విధంగా గతంలో దుల్హన్ పథకాన్ని నిరుపేదలైన మైనార్టీ సోదరులకు ఎలాంటి నిబంధన లేకుండా ప్రతిఒక్కరికి అందించడం జరిగిందని కాని ఈ వైకాపా ప్రభుత్వం దుల్హన్ పథకాన్ని భ్రష్టు పట్టించి అనేకమైన నిబంధనలు పెట్టి మైనార్టీలను నిట్టనిలువునా మోసం చేసిందని ఆయన విమర్శించారు. అదే విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు వారికి సంబంధించిన సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అమలుకాని హామీలు ఇచ్చి నేడు అధికారం చేపట్టిన తరువాత వారందరిని దగా చేశారని ధ్వజమెత్తారు. అలాగే గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిరుపేదలైన మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫాను ఇవ్వడం జరిగిందని అదే విధంగా హిందు సోదరులకు సంక్రాంతి కానుక వంటి వాటిని రేషన్ దుకాణాల ద్వారా అందించడం జరిగిందని కాని వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలు వంటి కనుమరుగయ్యావని అటు మైనార్టీలతోపాటు హిందువులను కూడా పట్టించుకోకుండా వారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. అలాగే నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారం చేపట్టాలనే ఉద్దేశ్యంతో మైనార్టీలకు దుల్హన్ పథకం కింద లక్ష రూపాయలు ఇస్తానని చెప్పి అధికారం చేపట్టిన తరువాత దుల్హన్ పథకాన్ని అనేక ఆంక్షలు పెట్టి ఇవ్వడంలేదన్నారు. కావునా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా అది టీడీపీతోనే సాధ్యమని ఆయనస్పష్టం చేశారు. అదే విధంగా నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన మిని మేనిఫెస్టోలోని ఆరు పథకాలను అక్కడి ప్రజలకు వివరించారు. దీంతో ప్రతి కుటుంబానికి ఏటా రూ. 1. 22లక్షల ఆర్థిక సహాయం చేకూరుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే రానున్న 2024 ఎన్నికల్లో తేదేపా, జనసేన పార్టీలు కలిసి ఈ సైకో పాలనను అంతంచేసి ప్రజా ప్రభుత్వం స్థాపించడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా గత టీడీపీ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 2014 నుండి 2019 వరకు ఉసేనాపురం గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను లెక్కలతో సహా గ్రామ ప్రజలకు వివరించారు. ఈ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదని టీడీపీ ఏర్పడిన తరువాత ఉసేనాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు బొబ్బల గోపాల్‌రెడ్డి, జహంగీర్, మహమ్మద్, భాస్కర్‌రెడ్డి, జనసేననాయకులు భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, బీసీ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శబరిమలకు చేరుకున్న ఆదోన్కి అయ్యప్పమాలధారులు

- సైకిల్‌పై యాత్రగా వెళ్లిన మాలధారులు



**ఆదోనిటౌన్, నవంబర్19, ప్రభాతవార్త:** భక్తి పారవశ్యంతో ధర్మశాస్త దర్శనార్థం సైకిల్ యాత్రగా బయలుదేరిన అయ్యప్పమాలధారులు ఆదివారం శబరిమలలో కొలువైన అయ్యప్పస్వామిని దర్శనం చేసుకున్నట్లు గురువారంస్వామి రమేష్‌రెడ్డి, పంపారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా గురుస్వామి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా అయ్యప్పదీక్షను స్వీకరిస్తున్నామని, 2020 కరోనా మొదటి దశ నుంచి శబరిమలకు అయ్యప్ప మాలధారులు సైకిల్ యాత్ర మొదలు పెట్టామని చెప్పారు. సైకిల్ యాత్ర ఈనెల 10వ తేదీన ఆదోని అశ్వర్థలక్ష్మి నారాయణ దేవాలయం నుంచి గురు స్వామి అయ్యన్న శిష్యబృందం నాగనాథన గురు స్వామి ఆశీస్సులతో శబరిమలకు ఇరువురు సైకిల్ యాత్రగా బయలుదేరామని చెప్పారు. ఈ యాత్ర 880 కి.మీ. పది రోజుల ప్రయాణంలో కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో గల సత్రం వరకు సైకిల్ మీదుగా పర్యటించామన్నారు. అక్టోబర్ 26వ తేదీన ఆదోని నుంచి శబరిమలకు 11వ సారి పాదయాత్రగా బయలుదేరిన పంపారెడ్డి బృందంతో కేరళ సత్రం ప్రాంతంలో కలిసి సత్రం నుంచి పులిమేడు అడవిమార్గంలో పాదయాత్రగా బయలుదేరడం జరిగిందన్నారు. మార్గమధ్యలో తమిళనాడులో తుఫాన్ వల్ల కొంతమేర ఇబ్బంది పడినా ఎట్టకేలకు శబరిగిరీషుడి దర్శనం చేసుకు న్నామని చెప్పారు. ఈ యాత్రలో అయ్యప్ప మాలధారులు బ్రహ్మయ్య, నల్లన్న, సునీల్, శ్రీకాంత రెడ్డి, రఘువీర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, దేవేంద్ర, మహేంద్ర, సి.నల్లన్న, సురేష్, వంట మాస్టర్ యల్లప్ప ఉన్నారు.

## నేడు షాదిఖానా నిర్మాణానికి.. భూమిపూజ చేయనున్న ఎమ్మెల్యే

**బనగానపల్లె, నవంబర్19, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని తమ్మడపల్లె రహదారిలో ముస్లిం మైనార్టీల కొరకు షాదిఖానా నిర్మాణం రూ.1.20కోట్ల ఈనెల 20వ తేది సోమవారం ఉదయం 8 గంటలకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేయడమైంది. కావునా పట్టణ ముస్లిం సోదరులు, జెడ్పీటీసీ, ఎంపిపి, వైస్‌ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వార్డుమెంబర్లు, ప్రజాప్రతినిధులు, వైసీపీ అన్ని అనబంధ సంఘాల కన్వీనర్లు, సభ్యులు, వైసీపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు అందరు తప్పక హాజరుకావాలని ఉదయం 8 గంటలకు అల్పాహారం ఉంటుందని వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి తెలిపారు.

## టిడిపి నాయకుల ఫ్లెక్సీలను కాల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి





**నందికొట్కూరు, నవంబర్ 19, ప్రభాతవార్త:** పట్టణంలోని పగిడ్యాల రోడు ట్యాంక్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి, దుర్గాదేవి పోటోలతో అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీలకు నిప్పు పెట్టడంతో ఒక్క అమ్మవారి పోటో మాత్రమే కాలిపోవడంతో వివాదాస్పదమైంది. ఆదివారం ఉదయం ఈ విషయం తెలియడంతో టిడిపి నాయకులు జయసూర్య, ఐటిడిపి నాయకులు ముర్తుజావలి సంఘటనా స్థలం పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పట్టణ సిఐ జి.ప్రకాష్‌కుమార్ అక్కడికి చేరుకొని కాలిన ఫ్లెక్సీలను సిఐ పరిశీలించారు. సంఘటనపై విచారిస్తామని తెలిపారు. ఇది ఆకతాయిలు చేశారా లేక ప్రశాంతంగా ఉన్న పట్టణంలో చిచ్చు పెట్టేందుకు కుట్రలు చేశారా అని పోలీసులు విచారణ చేసి దోషులను పట్టుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. గతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నడు జరగలేదని భవిషత్తులో ఇలాంటి సంఘనలు జరగలేదని రాజకీయాలు చేయ వచ్చును కాని ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేయడం హేయమైన చర్య అని టిడిపి నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జమీల్, రసూల్, షఫి, మద్దిలేటి, కళాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ వర్సెస్ కమిషనరు

- ఆ అధికారి అంటే ఎమ్మెల్యేకు ఎందుకంతా ప్రేమో?
- ప్రోటోకాల్ పాటించని అధికారిపై చర్యలేవి

**నంద్యాల మున్సిపల్ కార్యాలయం అవినీతికి నిలయంగా మారిందని పలువురు అరోపిస్తు న్నారు. గత కొద్దిరోజుల క్రితం జిల్లా కలెక్టరు అకస్మిక తనిఖీలు చేశారు. ఏసిబి దాడులు కూడ జరిగాయి. నంద్యాల పట్టణ ప్రణాళిక విభాగంలో అవినీతి చోటుచేసుకుందని ఓ అడ్వకేట్ రామకృష్ణ రాష్ట్ర ఉన్నతాధికారులకు పలు ఫిర్యాదులు చేశారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి మూడు పువ్వులు, ఆరు కాయలుగా వెలిగిపోతున్నప్పటికి ఏ అధికారి పట్టించుకోకపోవడం విశేషం.**



**నంద్యాల విద్య, నవంబరు 19, ప్రభాతవార్త:** గత కొద్దికాలంగా మున్సిపల్ మేనేజరు సచివాలయ సిబ్బందిని సస్పెండ్ చేసి చేతుల దులుపుకున్నప్పటికి కార్యాలయంలో ప్రక్షాళన జరపకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఈసందర్భంగా నంద్యాల చైర్మన్ పదవి మైనార్టీ మహిళకు గత కొద్దికాలంగా కమిషరు చైర్మన్‌కు ప్రోటోకాల్ వివాదం చోటుచేసుకోవడం విశేషం. ఆ అధికారి వచ్చినప్పటి నుండి అందరిపై చిర్రుబు ర్రులాడడం సోషల్ మీడియాలో రావడం విశేషం. ఏడాదిన్నర కాలంలో మున్సిపల్‌లో జరుగుతున్న అభివృద్ధిపై ఓ ఒక్కరోజు కూడ ప్రెస్‌మీట్ పెట్టిన దాఖలాలు లేవు. గతంలో ఓ మైనార్టీ యువకు మంచినీటి సమస్యకు ఫోన్‌చేస్తే వెటకారంగా మాట్లాడడం, మీడియాలో రావడం చర్చనీయాంశం అయింది. ఈవిషయంపై జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ ఆ అధికారిని పిలిపించి మాట్లాడిన సందర్భం కూడ ఇటీవల కాలంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పలు కార్యక్రమాలు చేపట్టినప్పటికి చైర్మన్ సొంతవార్డులో ఉన్న రూ.1.10 కోట్లతో ప్రారంభించిన ఆర్‌డబ్ల్యుఎస్ నూతన భవనాన్ని కూడ మున్సిపల్ చైర్మన్ హాజరుకాకపోవడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. పట్టణంలోని ప్రథమ పౌరురాలి పరిస్థితి ఇలా ఉంటే సాధారణ కౌన్సిలర్ల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని పట్టణంలోని ప్రముఖులు పేర్కొంటున్నారు. మున్సిపల్ సమావేశాల్లో కూడ 25వ వార్డు కౌన్సిలర్ కృష్ణమోహన్ తన వార్డులో జరుగుతున్న అభివృద్ధికి ఆ అధికారి నిధులు ఇవ్వడం లేదని సభలో చెప్పడం విశేషం. నంద్యాల ఎమ్మెల్యే శిల్పాల రవిచంద్ర కిశోర్‌రెడ్డి జోక్యం చేసుకొని వివాదాన్ని ముగించకపోతే పట్టణంలోని మైనార్టీలు, ముస్లిం సంఘాలు ఆందోళన బాటచేపట్టే అవకాశాలున్నాయని అవాజ్ కమిటీ చైర్మన్ మస్తాన్ వలి పేర్కొన్నారు.

# అర్ధాంతరంగా అగిపోతున్న అర్‌టిసి బస్సు..!

- పనులనిమిత్తం వెళ్లె ప్రయాణికుల ఇక్కట్లు

**అర్ధాంతరంగా అర్‌టిసి బస్సులు అగిపోవడంతో సుధూర ప్రాంతాలకు వెళ్లె ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాలం చెల్లినబస్సులు తిప్పడంవల్ల అబస్సలు ఎక్కడ అగిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు.**



**పగిడ్యాల, నవంబరు 19, ప్రభాతవార్త** నందికొట్కూరు అర్‌టిసి డిపోకు చెందిన బస్సు మండలంలోని పడమర ప్రాతకోట నుండి అదివారం ఉదయం 8.30గంటలకు కర్నూలుకు బయలు దేరింది. అయితే బాదనమ్మ బావివద్ద బస్సు ముందు టైర్‌ఫంచర్ కావడతో బస్సు నిలిచిపోయింది. తమ అవసరాల నిమిత్తం సుధూర ప్రాంతాలకువెళ్లె ప్రయాణికులు బస్సుల కోసం ఎదురు చూశారు. అయితే సకాలంలో బస్సులు రాకపోవడంతో ఎట్టకేలకు అటోలను అశ్రయించవలసిన దుస్థితి నెలకొందనీ ప్రయాణికులు విచారం వ్యక్తం చేశారు. నందికొట్కూరు అర్‌టిసి డిపోనుండి పగిడ్యాల మండలంలోని గణపురం, పడమర ప్రాతకోట, పగిడ్యాల, సంకిరేణిపల్లె, నెహ్రూనగర్, ముచ్చుమర్రి గ్రామాలకు అర్‌టిసి బస్సులు నడుపుతున్నారు. అయాగ్రామాలకు తిరిగే అర్‌టిసి బస్సులను ముందు జాగ్రత్తగా అర్‌టిసి డిపోనుండి బయలు దేరేముందుగా బస్సుల కండీషన్ చూసుకుని బస్సులు అర్ధాంతరంగా నిలిచిపోకుండా ప్రయాణికులను ఇబ్బంది పెట్టకుండా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చేందుకుగాను తగిన చర్యలు తీసుకోవాలనీ మండలంలోని అయా గ్రామాలకు చెందిన ప్రయాణికులు కోరుతున్నారు.

## చిరు వ్యాపారి పై మొబైల్ దుకాణాల నిర్వాహకుల దౌర్జన్యం

**బేతంచెర్ల, నవంబర్19, ప్రభాతవార్త:** జీవనోపాధిలో భాగంగా ఓ చిరు వ్యాపారి స్థానిక పాతబస్టాండ్ నందు తోపుడు బండి పై మొబైళ్లకు సంబంధించిన పరికరాలను విక్రయిస్తుండగా తాము వ్యాపారం చేస్తుండగా నీవు ఎలా బజారులో విక్రయిస్తావంటూ పట్టణంలోని మొబైల్‌షాపుల నిర్వాహకులు ఆ చిరువ్యాపారి పై దాడికి పాల్పడడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి ఆదివారం బేతంచెర్ల పట్టణంలో వారం సంత జరుగుతుంది. పలువురు వీధి వ్యాపారులు వారికి తోచిన వస్తువులను తెచ్చుకొని తోపుడు బండ్ల పై పెట్టి విక్రయించుకుని సాయంకాలానికి వెళ్లిపోతుంటారు. ఇందులో భాగంగానే ఓ యువకుడు మొబైల్‌కు వాడే పౌచ్‌లు, స్టిక్కర్లు, గ్లాసులు తదితర పరికరాలను తీసుకునివచ్చి విక్రయిస్తుండగా స్థానిక మొబైల్ షాపుల నిర్వాహకులు తమ అనుమతి లేకుండా తక్కువ ధరలకు మొబైల్ పరికరాలను ఎలా విక్రయిస్తావంటూ వాదనకు దిగారు. చివరకు పోలీసుల జోక్యంతో అతని తోపుడు బండిని సైతం తీసివేసి విక్రయించేందుకు తెచ్చుకున్న పరికరాలను సర్దుకుని వెనుదిరిగిపోయేలా చేశారు. ఇది చూసిన స్థానికులు తక్కువ ధరలకు పేదలకు అందుబాటులో ఉండే విధంగా మొబైల్ పరికరాలను విక్రయించి తాను జీవనోపాధి పొందుతుంటే షాపుల నిర్వాహకులు ఇలా అడ్డుకోవడం ఏమిటని ఇతర వ్యాపారాలను సైతం పలువురు వీధి వ్యాపారులు చేసుకుని వెలుతున్నారు కదా దీని పై అధికారులు దృష్టిపెట్టి అందరు వ్యాపారులకు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

## గిరిజనులు భూమిపుత్రలు భూమిలేనివారిగా.. ఉండడం గమనించిన కమిషన్

- రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్



**నంద్యాల, నవంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధిః** గిరిజనులు పేరుకే భూమి పుత్రులు అయినా భూమిలేనివారిగా ఉండడం కమిషన్ గమనించిందని రాష్ట్ర ఎస్టీ కమిషనర్ చైర్మన్ డివిజి శంకర్‌రావు పేర్కొన్నారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం సాధికారిక కొరకు సంఘాలకు అతీతంగా ఏకీకృతంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ స్థానిక ఆర్‌అండ్‌బి గేస్ట్‌హౌస్‌లో జిల్లా పోలీస్, రెవిన్యూ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. పర్యటనలో ఉదయం శిరివెళ్ల మండలంలోని మహాదేవపురం గ్రామంలో ఎస్టీ కాలనీ సందర్శించారు. వెదర్ బుట్టల అల్లకం దారులతో సమావేశమై స్థానిక గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారు. ముడిసరుకుకై ఎదురవుతున్న సమస్యలను కూడ అడిగి తెలుసున్నారు. కాలనీ వాసుల పిల్లల విద్య విషయమై ప్రశ్నించి విద్య వలన ఉపయోగాలు తెలిపి పాఠశాలలకు తప్పనిసరిగా పంపాలన్నారు. అనంతరం కాలనీ వాసులు వివిధ గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో చైర్మన్ డివిజి శంకర్‌రావు పాల్గొన్నారు. స్థానిక పురపాలక సంఘం పాఠశాలలో రాష్ట్ర ఏరుకల సంఘం నాయకులు బంజరా నాయకులు పెద్ద ఎత్తున ఈకార్యక్రమంలో స్థానిక సమస్యలు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, అటవీభూమి మంజూరు వంటి పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి సహాయపడాల్సిందిగా అభ్యర్థించారు. స్పందించిన చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రస్తుత స్నేహపూర్వక ప్రభుత్వంలో గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. బలవంతులు బలహీనులను అణచివేసే చర్యలను అన్నిసంఘాలు ఖండించాలన్నారు. ఈకార్యక్రమంలో కమిషన్ సభ్యులు వడిత్యాశంకర్ నాయక్, ఏపీవైఎస్ఎస్ సంఘ నాయకులు పాలకుర్తి శ్రీనివాసరావు, ఈసారి కుమార్, జైలీలా శంకర్, బంజారహక్కుల సంఘ నాయకుల శ్రీనివాసనాయక్, డి శంకర్ నాయక్, వివిధ జిల్లాల గిరిజన సంఘ నాయకులు స్థానిక అధికారులు పాల్గొన్నారు. కోర్ కమిటీ ఏపీ వైఎస్ఎస్ మెంబరు కె సుబ్బరాయుడు ఈకార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.

## సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలి

- మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వర్‌రావు




**నంద్యాల, నవంబరు 19, ప్రభాతవార్తః** సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలో రాష్ట్రసహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మహిళలకు పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలోని కొండపల్లి కోటేశ్వరమ్మ ప్రాంగణం హారుణ్ ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ సభ మహాసభల మూడవరోజు ఆదివారం ప్రతినిధుల సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళల అభ్యున్నతికి మహిళా సమాఖ్యపాటుపడి భాగస్వామ్యం కావడం అభినందనీయం అన్నారు. సాంఘీక పోరాడాలని, వర్తమాన సమాజంలో మహిళలు ఎదురొ్కంటున్న సమస్యలపై పాలకులను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. పాలకవర్గాలు మహిళలను కేవలం ఓటు బ్యాంకు యంత్రాలుగా వాడుకుంటున్నాయన్నారు. అధికారమే పరమావధిగా పాలకులు వ్యవహరిస్తున్నారన్నారు. మహిళలపై దౌర్జన్యాలు పెరిగిపోయాలని పసికూన నుండి వృద్దులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆయన అవేదన వ్యక్తం చేశారు. సినిమాల్లో అశ్లీలత ఎక్కువయిందన్నారు. మహిళా సమాఖ్య ఆశ్లీలాన్ని అరికట్టెందుకు ఉద్యమించాలన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈసమావేశంలో మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవాని, అధ్యక్షురాలు జయలక్ష్మి, మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు అక్కినేని వనజా, సంధ్యకుమారి, యామిని, విమల, దుర్గాంభ, నంద్యాల జిల్లా కార్యదర్శి సుగునాంబ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, కర్నూలు జల్లా కార్యదర్శి నాగరాజు, ఎఐవైఎఫ్, ఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శులు నాగరాముడు, ధనుంజయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయకార్యదర్శి సోమన్న, కార్యవర్గ సభ్యులు సుంకయ్య, మోట రాముడు, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రమేష్, బాలకృష్ణ, శ్రీనివాసులు, నాయకులు సుబ్బరాయుడు, శ్రీను, భార్గవ్, హరి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన మాజీ కో ఆప్షన్‌మెంబర్



**పత్తికొండ, నవంబర్19, ప్రభాతవార్త:** పత్తికొండ మండలంలో మైనార్టీ సమస్యలను పరిష్కరించాలని మాజీ కో ఆప్షన్‌మెంబర్ ఇబ్రహీం డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు వినతిప త్రం అందజేశారు. పత్తికొండ పట్టణంలోని మక్కా మసీదుకు నిధులు మంజూరు చేయాలని, మైనార్టీ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మైనార్టీ ప్రజలకు అందేలా చూడాలని ఆయన వినపత్రంలో కోరారు. అలాగే పత్తికొండ గ్రామ పంచాయతీ పరిధిలో 1వ వార్డు నందు నిర్మాణం చేస్తున్న మక్కా మసీదుకు నిధులు మంజూరుచేసి నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు. మైనార్టీ సోదరులకు విద్య, వైద్యంలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని, మైనార్టీ విద్యార్థులకు ఉర్దూ స్కూల్ ఏర్పాటుచేసి పత్తికొండలో జిల్లా పరిషత్ 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉర్దూ స్కూల్ ఏర్పాటు చేయాలని ఆయన డిప్యూటీ సీఎంకు వినతిపత్రం సమర్పించారు.